nipuna
Every Wednesday Free Supplement
05.
7 ఫిబ్రవరి 2024
పేజీలు 8

## తెలంగాణ నంబర్ వన్

సొంత రాబడుల్లో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వీటి వివరాలను జనవరి 6న వెల్లడించారు. దీనిలో తెలంగాణ రూ.30,914 తలసరి సొంత రాబడితో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. హర్యానా (రూ.29,082) 2, ఢిల్లీ (రూ.28,413) 3, మహారాష్ట్ర (రూ.22,828) 4, సిక్కిం (రూ.21,881) 5, కేరళ (రూ.22,181) 6, కర్ణాటక (రూ.20,766) 7, తమిళనాడు (రూ.19,793) 8, గుజరాత్ (రూ.19,835) 9, ఆంధ్రప్రదేశ్ (రూ.18,359) 10వ స్థానాల్లో నిలిచాయి. త్రిపుర రూ.6,886తో 28వ స్థానంలో ఉంది.

# ం.. పదికి పది సాధిద్దాం

## జీవ, భౌతిక శాస్త్రాల్లో 'పటాలు' కీలకం

భౌతిక-రసాయన, జీవశాస్త్ర సబ్జెక్టులు: వీటిని ఇక నుంచి రెండు రోజులు నిర్వహిస్తారు. భౌతిక-రసాయన శాస్త్రం పార్ట్-1గా ఒకరోజు, జీవశాస్త్రం పార్ట్-2 గా రెండోరోజు నిర్వహిస్తారు.

సైన్స్ పార్ట్-1, పార్ట్-2 వేర్వేరుగా 40 మార్కులకు నిర్వహిస్తారు. రెండు కలిపి 80 మార్కులు.

పార్ట్-ఎ 30 మార్కులు

- అతి లఘు సమాధాన ప్రశ్నలు- 3, ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు, మొత్తం 6 మార్కులు, చాయిస్ లేదు
- లఘు సమాధాన ప్రశ్నలు- 3, ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు, మొత్తం 9 మార్కులు, చాయిస్ లేదు
- వ్యాసరూప ప్రశ్నలు -3, ఒక్కో ప్రశ్నకు 5 మార్కులు, మొత్తం 15 మార్కులు, అంతర్గత చాయిస్ ఉంటుంది.

పార్ట్-బి- 10 మార్కులు

- బహుళైచ్ఛిక ప్రశ్నలు- 10, ఒక్కో ప్రశ్నకు 1 మార్కు, మొత్తం 10 మార్కులు, చాయిస్ లేదు
- ఒక్కో పేపర్‌కు మొత్తం 40 మార్కులకు 14 మార్కుల చొప్పున రెండు పేపర్లలో కలిపి 28 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత.

జీవ, భౌతిక శాస్త్ర విద్యా ప్రమాణాలు (ACADEMIC STANDARDS- AS) వాటి భారత్వం

AS 1- విషయావగాహన- 40%, 16 మార్కులు

AS 2- ప్రశ్నించడం, పరికల్పన చేయడం- 5%, 2 మార్కులు

AS 3- ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు- 17.5%, 7 మార్కులు

AS 4- సమాచార సేకరణ నైపుణ్యం, ప్రాజెక్టు పనులు- 7.5%, 3 మార్కులు

AS 5- బొమ్మలు గీయడం, నమూనాల తయారీ- 15%, 6 మార్కులు

AS 6- అభినందన, సౌందర్యాత్మక స్పృహ, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యాన్ని గుర్తించి కాపాడటం- 15%, 6 మార్కులు

- పటాలను ప్రత్యేక శ్రద్ధతో ప్రాక్టీస్ చేయాలి. పటాల నిర్మాణం, పనిచేసే విధానాల గురించి బాగా చదవాలి.
- ఏ ప్రశ్నను ఎలా తిప్పి అడిగే అవకాశం ఉందో ముందే ఊహించుకుని చదువు కొనసాగించాలి.
- విద్యాప్రమాణాల ఆధారంగా ప్రశ్న పత్రం రూపకల్పన జరుగుతుంది. కాబట్టి అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే.
- పాఠ్యపుస్తకంపై పూర్తి అవగాహన కలిగి ముఖ్య భావనలు, ఫార్ములాలను గుర్తుంచుకోవాలి.
- ఒకే ప్రశ్నను వివిధ రకాల ప్రశ్నలుగా మార్పు చేసుకుని సమాధానాలు రాయడం నేర్చుకోవాలి.
- విద్యార్థి అవగాహనను బట్టి సమాధానాలు రాయవచ్చు.
- అడిగే ప్రతి ప్రశ్న బహుళ సమాధానాలకు అవకాశం కల్పించేదిగా ఉంటుంది.




- పటాలను సాధన చేస్తూ, భావనలను పటాల ద్వారా వివరించడం, అసంపూర్తిగా ఉన్న పటాన్ని పూర్తిచేయడం, సందర్భాన్ని బట్టి పటాలను గీస్తూ సాధన చేయాలి.
- జీవ శాస్త్రంలో మూస పద్ధతిలో బట్టీ పట్టకుండా శరీర భాగాలు - వ్యవస్థలు, పనితీరు, నియంత్రణ, ప్రకృతి అంశాలను బాగా అవగాహన చేసుకోవాలి.
- భౌతిక శాస్త్రంలో ఉష్ణం, కాంతి, విద్యుత్ అధ్యాయాలు అతి ముఖ్యమైనవి.
- ప్రయోగాలు - క్షేత్ర పర్యటనలు అనే సామర్థ్యం నుంచి కచ్చితంగా 5 మార్కుల ప్రశ్న అడుగుతున్నారు. అందుకు ప్రయోగ కృత్యాలైన దర్పణాలు, ఓమ్ నియమ నిరూపణ, కటకాల నాభ్యాంతరం కనుక్కునే విధానం, ఆమ్ల ద్రావణాల విద్యుత్ వాహకత ప్రయోగం, ఇనుము తుప్పు పట్టే విధానం వంటి ప్రయోగాలు, కృత్యాలు, పరికరాలు, ప్రయోగ విధానం, జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.
- సమాచార సేకరణ నైపుణ్యం అనే సామర్థ్యం నుంచి కొంత సమాచారం పట్టిక రూపంలో అడిగి దాని ఆధారంగా 3 మార్కులకు ప్రశ్నలు అడుగుతున్నారు. అలాగే బొమ్మలు గీయడం-నమూనాల తయారీ సామర్థ్యం నుంచి 1 మార్కు, 5 మార్కుల ప్రశ్నలు అడుగుతున్నారు. వీటి కోసం దర్పణాలు, కటకాలు వివిధ సందర్భాల్లో ఏర్పరిచే ప్రతిబింబాలు, దృష్టిలోపాలు, దండయస్కాంతం ఏర్పరిచే బలరేఖలు, విద్యుత్ ప్రవాహ వలయాల గురించి అవగాహన కలిగి ఉండాలి.
- రసాయన శాస్త్రంలో పరమాణు నిర్మాణం, రసాయన బంధం, రసాయన చర్యలు, సమీకరణాలు, సమీకరణాలు తుల్యం చేయడం, ఆమ్లాలు-క్షారాలు, మూలకాల వర్గీకరణ, ఆవర్తన పట్టిక, కార్బన్, దాని సమ్మేళనాలు, నూతన అధ్యాయం లోహ సంగ్రహణంపై దృష్టి సారించాలి.


## 'గణితం' గగనమేం కాదు

**పార్ట్-ఎ 30 మార్కులు**

- అతి లఘు సమాధాన ప్రశ్నలు- 6, ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు, మొత్తం 12 మార్కులు, చాయిస్ లేదు
- లఘు సమాధాన ప్రశ్నలు- 6, ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు, మొత్తం 18 మార్కులు, చాయిస్ లేదు
- వ్యాసరూప ప్రశ్నలు- 6, ఒక్కో ప్రశ్నకు 5 మార్కులు, మొత్తం 30 మార్కులు, అంతర్గత చాయిస్ ఉంటుంది.

**పార్ట్-బి 20 మార్కులు**

- బహుళైచ్ఛిక ప్రశ్నలు- 20, ఒక్కో ప్రశ్నకు 1 మార్కు, మొత్తం 20 మార్కులు, చాయిస్ లేదు
- కనీసం 28 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత.




**విద్యా ప్రమాణాలు**

- సమస్యా సాధన- 40 %, 32 మార్కులు
- కారణాలు చెప్పడం, నిరూపించడం- 20 %, 16 మార్కులు
- వ్యక్త పరచడం- 10 %, 8 మార్కులు
- అనుసంధానం- 15 %, 12 మార్కులు
- దృశ్యీకరణ - ప్రాతినిధ్య పరచడం- 15%, 12 మార్కులు
- ఈ విద్యా ప్రమాణాలను అవగతం చేసుకుని పట్టుసాధిస్తే గణితంలో 10 గ్రేడ్ పాయింట్లు సాధించవచ్చు.
- ఏ అధ్యాయం నుంచైనా, ఎన్ని ప్రశ్నలైనా అడగవచ్చు. ప్రతి అధ్యాయం కీలకమే.
- ప్రతి అధ్యాయంలో సూత్రాలు, భావనలు, వాటి ద్వారా సాధించగలిగే సమస్యలను బాగా ప్రాక్టీస్ చేయాలి.
- ప్రతి భావన మీద సమస్యలను స్వయంగా రూపొందించుకుని సాధన చేయాలి.
- పాఠ్యపుస్తకంలో ఉన్న సమస్యలు పరీక్షలో నేరుగా అడగరు. వాటిని మార్చి అవే స్వభావం గల ప్రశ్నలు ఇస్తారు.
- వ్యాసరూప ప్రశ్నలకు ఎక్కువ వెయిటేజీ ఉంటుంది. కారణాలు వివరించడం, దృశ్యీకరణ-ప్రాతినిధ్యపరచడం, సమస్యా సాధన వంటి ప్రశ్నలు ఎక్కువగా వ్యాసరూప ప్రశ్నల్లో ఇస్తుంటారు.
- సమితులు, శ్రేఢులు, సిద్ధాంతాలు, నిరూపక జ్యామితి, సాంఖ్యక శాస్త్రం, సరూప త్రిభుజాలు, క్షేత్రమితి, త్రికోణమితి అనువర్తనాల నుంచి వ్యాసరూప ప్రశ్నలు రూపొందించే అవకాశం ఉంది.
- ప్రతి అధ్యాయంలో ప్రాథమిక భావనలు, సూత్రాలు, నిర్వచనాలు బాగా చదవడం వల్ల స్వల్ప, అతిస్వల్ప, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు తేలికగా జవాబులు రాయవచ్చు.
- పాఠ్యపుస్తకంలోని 'ఆలోచించి, చర్చించి రాయండి' 'ఇవి చేయండి' 'ప్రయత్నించండి' అని ఇచ్చిన సమస్యలను కచ్చితంగా ప్రాక్టీస్ చేయాలి.
- గణితంలో వాస్తవ సంఖ్యలు, సమితులు, శ్రేఢులు, నిరూపక జ్యామితి, సాంఖ్యక శాస్త్రం, సంభావ్యత తేలికైనవి.


## సాంఘిక శాస్త్రం.. అవగాహతో సాధ్యం

**పార్ట్-ఎ 30 మార్కులు**

- అతి లఘు సమాధాన ప్రశ్నలు- 6, ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు, మొత్తం 12 మార్కులు, చాయిస్ లేదు
- లఘు సమాధాన ప్రశ్నలు- 6, ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు, మొత్తం 18 మార్కులు, చాయిస్ లేదు
- వ్యాసరూప ప్రశ్నలు- 6, ఒక్కో ప్రశ్నకు 5 మార్కులు, మొత్తం 30 మార్కులు, అంతర్గత చాయిస్ ఉంటుంది.

**పార్ట్-బి 20 మార్కులు**

- బహుళైచ్ఛిక ప్రశ్నలు- 20, ఒక్కో ప్రశ్నకు 1 మార్కు, మొత్తం 20 మార్కులు, చాయిస్ లేదు
- కనీసం 28 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత.






మహమ్మద్ సలీం షరీఫ్
ఎంఈవో, కోదాడ
సూర్యాపేట జిల్లా
9948506786

